


## *పునరుత్థాన వరుసలు - Rows of Resurrection*

**పునరుత్థానుడైన యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!**

1. ***మొదటి వరుస - ప్రథమ ఫలము* : 1 కొరింథీయులకు15:20** ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలోనుండి లేపబడియున్నాడు. మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినపుడు ఆయనవారు బ్రదికింపబడుదురు.

***ఆదాము మొదలుకొని క్రీస్తు వరకు చనిపోయిన వారందరిలో క్రీస్తు ప్రథమఫలముగా పునరుత్థానుడై లేచి దేవుని సన్నిధికి వెళ్లారు. సహోదరులందరిలోఆయనే జ్యేష్టుడు, ప్రథముడు.***

❖ **పరిశుద్ధ వాక్యంలో వివిధ రకములైన ప్రథమఫలముల గూర్చి ప్రస్తావించబడింది:**

1. **ఇశ్రాయేలు, ఆయన రాబడికి ప్రథమ ఫలము ఆయెను : యిర్మీయా 2:3** అప్పుడు ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠితజనమును, ఆయన రాబడికి **ప్రథమ ఫలమును** ఆయెను, అతని లయపరచువారందరు శిక్షకు పాత్రులైరి, వారికి కీడు సంభవించును; ఇదే యెహోవా వాక్కు.
2. **ఆసియాలో క్రీస్తుకు ప్రథమ ఫలమైయున్న ఎపైనెటు : రోమా 16:5** ఆసియలో క్రీస్తుకు **ప్రథమఫలమైయున్న** నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు.
3. **స్తెఫను ఇంటివారు అకయ యొక్క ప్రథమ ఫలమైయున్నారు : 1 కొరింథీ16:15** స్తెఫను ఇంటివారు అకయ యొక్క **ప్రథమఫలమైయున్నారనియు**, వారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొని యున్నారనియు మీకు తెలియును.
4. **తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా యున్నాము : యాకోబు1:18** ఆయన తాను సృష్టించిన వాటిలో మనము **ప్రథమఫలముగా** ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను.
5. **గొర్రెపిల్ల కొరకును ప్రథమఫలముగా ఉండుటకై కొనబడిన వారు : ప్రకటన 14: 4,5**
    1. వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కాని వారును,
    2. స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి,
    3. గొర్రెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు,
    4. వీరు దేవుని కొరకును గొర్రెపిల్ల కొరకును **ప్రథమఫలముగా** ఉండుటకై మనుష్యులలో నుండి కొనబడినవారు,
    5. వీరినోట ఏ అబద్ధమును కనబడలేదు,




6. వీరు అనింద్యులు,

7. **ప్రకటన 14: 3** వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు; భూలోకములో నుండి కొనబడిన ఆ నూట నలువది నాలుగు వేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు.

***2. రెండవ వరుస - పరిశుద్ధుల పునరుత్థానము :*** **మత్తయి సువార్త 27:52,53** సమాధులు తెరవబడెను; **నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను**. వారు సమాధులలోనుండి బయటికి వచ్చి ఆయన **లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి.**

**ప్రభువైన క్రీస్తు చనిపోయినప్పుడు అనేక సమాధులు తెరవబడ్డాయి. పరిశుద్ధులు అనేకులు లేచారు. వారు వారికి సంబంధించిన వారికి కనబడ్డారు. యేసుక్రీస్తు దేవుడు అనేందుకు ఇదొక సాక్ష్యం. దీనిని పరిశుద్ధుల పునరుత్థానం అంటారు.**

**ఈ ప్రథమఫలము లేక క్రీస్తు పునరుత్థానం, పరిశుద్ధుల పునరుత్థానం రెండు జరిగిపోయాయి. మిగతా 3 వరుసలు జరుగవలసియున్నవి:**

***3. మూడవ వరుస - జీవ పునరుత్థానము :*** **యోహాను సువార్త 5:28,29** దీనికి ఆశ్చర్యపడకుడి; **ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును** కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు.

**ప్రకటన గ్రంథము 20:5,6** ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుక లేదు; ఇదియే మొదటి పునరుత్థానము. **ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు.** ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

**లూకా సువార్త 14:14** నీకు ప్రత్యుపకారము చేయుటకు వారి కేమియు లేదు గనుక నీవు ధన్యుడవగుదువు **నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను.**

***4. నాల్గవ వరుస - మృతుల(or)తీర్పు పునరుత్థానము :*** **ప్రకటన గ్రంథము 20:13** **సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను; మరణమును పాతాళలోకమును వాటి వశముననున్న మృతుల నప్పగించెను;** వారిలో ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పుపొందెను.




6. *ఐదవ వరుస - శ్రేష్ఠమైన పునరుత్థానము* : హెబ్రీయులకు 11:35-40 స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానమువలన మరల పొందిరి. కొందరైతే మరి **శ్రేష్ఠమైన పునరుత్థానము** పొందగోరి విడుదల పొందనొల్లక యాతనపెట్టబడిరి.

36. మరికొందరు తిరస్కారములను కొరడాదెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి.

37. రాళ్లతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి,గొఱ్ఱెచర్మ ములను మేకచర్మములను వేసికొని, దరిద్రులైయుండి శ్రమపడి హింసపొందుచు,

38. అడవులలోను కొండలమీదను గుహలలోను సొరంగములలోను తిరుగులాడుచు సంచరించిరి. అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు.

39.వీరందరు తమ విశ్వాసముద్వారా సాక్ష్యము పొందినవారైనను. మనము లేకుండ సంపూర్ణులుకాకుండు నిమిత్తము,

40. దేవుడు మనకొరకు మరి శ్రేష్ఠమైనదానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దానఫలము అనుభవింపలేదు.

ప్రకటన గ్రంథము 6:9 ఆయన అయిదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడినవారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని